క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: నగరంలోని ఎస్ఎస్‌పీ సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న గట్టయ్య సెంటర్ ఫీడర్ విద్యుత్ లైన్ల పనుల కారణంగా మంగళవారం సాయంత్రం 3 గంటల నుంచి 5 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని టౌన్-3 ఆపరేషన్స్ ఏఈ తావుర్యా సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీంతో బైపాస్ రోడ్, గట్టయ్య సెంటర్, నూతన మున్సిపాలిటీ కార్యాలయం ప్రాంతం, ఎస్ఎస్‌పీ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

7న వేలం పాట

ఖమ్మం అర్బన్: నగరంలోని ఉర్దుగర్ షాదీఖానాలో హలీం-హరీస్ దుకాణాన్ని నిర్వహించేందుకు ఈ నెల 7వ తేదీన మధ్యాహ్నం 3:30గంటలకు తమ కార్యాలయంలో వేలం పాట నిర్వహిస్తున్నట్లు ఖమ్మం అర్బన్ తహసీల్దార్ స్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతీ సంవత్సరం రంజాన్ మాసం సందర్భంగా నిర్వహించే ఈ వేలంపాటకు ఆసక్తి కలిగిన వారు సకాలంలో పాల్గొనాలన్నారు.

ఒకే దఫా నాలుగు ఉద్యోగాలకు ఎంపిక


వినీల

ఖమ్మం అర్బన్: నగరంలోని టేకులపల్లిలో కేసీఆర్ టవర్స్ వద్ద నివాసం ఉంటున్న నిరుపేద యువతి కత్తుల వినీల ఒకే దఫా నాలుగు ఉద్యోగాలకు ఎంపికై ంది. ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఫలితాల్లో గురుకుల టీజీటీ, పీజీటీ, జూనియర్ లెక్చరర్, డిగ్రీ లెక్చరర్ పోస్టులను సాధించింది. గతంలో తండ్రి కత్తుల వీరనరసింహ మరణించగా.. తల్లి వెంకటలక్ష్మి చిన్నపాటి హోటల్ నిర్వహిస్తుంది. ప్రస్తుతం వినీల రఘునాథ పాలెంలోని మైనార్టీ గురుకుల విద్యాలయంలో ఆంగ్ల అధ్యాపకురాలిగా పనిచేస్తుంది.

'ఏలూరి'ని కలిసిన ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు


శ్రీనివాసరావును సన్మానిస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావును ఆదివారం రాత్రి జెడ్పీ ఆవరణలో ఔట్ సోర్సింగ్ జేఏసీ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికై న సందర్భంగా ఏలూరిని ఘనంగా సన్మానించాక పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. దీనిలో భాగంగా ఔట్ సోర్సింగ్‌వ్యవస్థను పూర్తిగా రద్దు చేయాలని, హెచ్ఆర్ పాలసీ ప్రభుత్వం ద్వారా ఇప్పించాలన్నారు. ఈ సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఔట్ సోర్సింగ్ జిల్లా అధ్యక్షుడు బుర్రి వినోద్‌కుమార్, కార్యదర్శి పి.ప్రవీణ్, ట్రెజరర్ ఎండీ హల్లి, పాషా, నాగుల్ మీరా, చందు, ఎండీ జహీర్, రమణ, నవీన్, హరీశ్, చంద్రశేఖర్, శేషు, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీలో పలువురి చేరిక


పాషాను యూనియన్‌లోకి ఆహ్వానిస్తున్న సీతారాములు

ఖమ్మంవన్‌టౌన్: బీఆర్ఎస్ అనుబంధ కార్మిక సంఘం బీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు ఎండీ పాషా ఆధ్వర్యాన సోమవారం తన అనుచరులు సుమారు 100మందితో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కొత్తా సీతారాములు సమక్షంలో ఐఎన్‌టీయూసీలో చేరారు. ఈమేరకు కండువా కప్పి యూనియన్‌లోకి ఆహ్వానించారు. అనంతరం నగర అధ్యక్షుడు నరాల నరేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాషా మాట్లాడుతూ.. జిల్లా, నగరంలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. త్వరలో వివిధ రంగాల కార్మిక నాయకులతో కలిసి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి ఖమ్మం అభివృద్ధిలో భాగస్వామినవుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గజ్జి సూర్యనారాయణ, సీహెచ్.విప్లవ్‌కుమార్, కలిమెల భద్రం, జయరాజు, ప్రసాద్, గురవయ్య, ప్రభాకర్, లక్ష్మీనారాయణ, బాలకృష్ణ, నరసింహారావు, వెంకట్, జానీ, నాగ, హుస్సేన్, సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కర్షకుల కంటతడి..!


కూసుమంచిలో అడుగంటిన గంగాదేవి చెరువు

అడుగంటుతున్న భూగర్భ జలాలు

- ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్న రైతన్నలు
- ఎండిపోతున్న బావులు, చెరువులు
- రూ.వేలు ఖర్చుపెట్టి బోర్లు వేయిస్తున్న వైనం
- ఎలాగైనా సాగు నీటిని విడుదల చేయాలని వేడుకోలు


ఓ తోట వద్ద వేసిన బోరు

కూసుమంచి: వేసవి రాకముందే భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి. చెరువులు, కుంటలు ఎండిపోవడంతో పాటు బోర్లు కూడా నీటిని అందించలేకపోతున్నాయి. దీంతో అన్నదాతలు తమ పంట పొలాలకు సాగు నీరు అందించలేక ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. ఈ నేపథ్యాన పంటలను కాపాడుకునేందుకు వేలాది రూపాయలు ఖర్చు చేసి బోర్లు వేయిస్తుండగా కొందరికి బోర్లు పడి ఆశ కలుగుతుండగా.. మరికొంత మందికి ఫెయిల్ అయి ఇటు పంట దెబ్బతిన్న అటు పెట్టిన డబ్బు వృథా అయి బోరుమంటున్నారు.

వెలవెలబోతున్న చెరువులు..

పాలేరు నియోజకవర్గంలో పలు గ్రామాల్లోని చెరువులు వేసవి ప్రారంభం కాకముందే అడుగంటుతున్నాయి. దీంతో భూగర్భ జలాలు పడిపోయి బావులు, బోర్లలో నీరు ఇంకిపోయింది. తద్వారా సాగులో ఉన్న వరి, మిర్చి, మొక్కజొన్న, చెరకు తదితర పంటలకు నీరు అందని పరిస్థితి నెలకొంది. ఇదివరకు భక్తరామదాసు ప్రాజెక్టు ద్వారా పాలేరు రిజర్వాయర్ నుంచి నీటిని కాల్వల ద్వారా పారించి నియోజకవర్గంలోని చెరువులు నింపడంతో వేసవిలో కూడా చెరువులు, కుంటలు నీటితో కళకళలాడేవి. ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులతో పాటు పాలేరుకు సాగర్ జలాలు చేరకపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయి.

తాగునీటి కోసమే..

పాలేరు రిజర్వాయర్‌కు సాగర్ జలాలు పుష్కలంగా రాక ఉన్న నీటిని తాగునీటి అవసరాలకు వినియోగిస్తున్నారు. పాలేరు కాల్వకు నీటిని విడుదల చేసే పరిస్థితి కనబడడం లేదు. దీంతో కాల్వ పరిధిలోని రైతులు బోర్లపైనే ఆధార పడాల్సి వస్తుంది. కాగా, పాలేరు కాల్వ కింద సాగు చేసిన పంటలు ఎండిపోతున్నందున కాల్వకు నీటిని విడుదల చేసి ఆదుకోవాలని కాల్వ పరిధిలోని రైతులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

బోర్లపైనే భారమంతా..

ప్రస్తుత పరిస్థితుల్లో ఉన్న బావులు, బోర్లు ఇంకిపోవడంతో అన్నదాతలు తమ పంటలను కాపాడుకునేందుకు కొత్తగా బోర్లు తవ్విస్తున్నారు. ఒక్కో రైతు 5 బోర్ల వరకు తవ్వించిన సందర్భాలు ఉంటున్నాయి. దీంతో బోర్లకే వేలాది రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని, ఇటు పంటలకు తెచ్చిన పెట్టుబడులే చేతికి అందక అదనంగా బోర్లకు పెట్టుబడి పెట్టాల్సి వస్తుందని వాపోతున్నారు. గత అక్టోబర్ నుంచి వర్షాలు జాడలేకపోవడంతో ఉన్న పంటలు కొంతమేర దెబ్బతినగా మిగిలిన పంట కాపాడుకుందామంటే నీళ్ల లేక ఆశలు వదులుకుంటున్నట్లు అన్నదాతలు చెబుతున్నారు. ఇక పాలేరు పాత కాల్వ పరిధిలో కూడా ఇదే పరిస్థితి నెలకొంది.

మూడు బోర్లు వేసినా నీళ్లు పడలే..



ఎకరన్నర మిరపతోట వేశాను. తోట కాపు బాగానే ఉంది. గత నెల నుంచి బోరు ఇంకిపోయి నీళ్ల సరిపోవడం లేదు. తోటను కాపాడుకునేందుకు ఈ మధ్య వరుసగా మూడు బోర్లు వేయించా. చుక్క నీరు పడలేదు. రూ.60 వేల ఖర్చు వచ్చింది. చేసేదేమి లేక పక్క రైతుల వద్ద నీళ్లు కొని పారిస్తున్నా.

– వడిత్య సైదులు, గంగబండతండా

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

కామేపల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఊట్కూర్‌లో రూ.18 లక్షలు, కామేపల్లిలో రూ.10 లక్షలు, జాస్తిపల్లిలో రూ.10 లక్షలు, మద్దులపల్లిలో రూ.13 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, ఊట్కూర్ రూ.20 లక్షలతో చేపట్టిన మిషన్ భగీరథ పైపులైన్ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం తాళ్లగూడెం గ్రామంలో గృహజ్యోతి పథకాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రజాపాలనలో దరఖాస్తు పెట్టుకున్న అర్హులందరికీ పథకాలను అందిస్తామని, 200 యూనిట్లలోపు కరెంట్ వినియోగించుకున్న విద్యుత్ వినియోగదారులకు జీరో బిల్లు అందిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు పథకాలను విడతల వారీగా ప్రజలకు అందిస్తామని ఆయన వివరించారు.వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. రైతుల భూ సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని, అర్హులైన రైతులందరికీ పట్టా పాస్ పుస్తకాలు అందిస్తామని పేర్కొన్నారు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణలో అత్యధిక స్థానాలను కాంగ్రెస్ పార్టీ కై వసం చేసుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఏపూరి హేమమాలిని, నల్లమోతు లక్ష్మయ్య, గుగులోత్ గబ్రూనాయక్, గింజల నర్సింహారెడ్డి, ఏపూరి మహేందర్, రాంరెడ్డి జగన్నాథరెడ్డి, రెడబోతు గోపిరెడ్డి, దేవండ్ల రామకృష్ణ, తహసీల్దార్ సుధాకర్, ఎంపీడీఓ రవీందర్, ఏఓ తారాదేవి, ఏఈ శ్రీనివాసులు, పీఆర్ ఏఈ వాసు తదితరులు పాల్గొన్నారు.

మహిళల సందడి


సందడి చేస్తున్న మహిళా ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: కార్తికేయ ఈవెంట్స్, ఫ్రెండ్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యాన ఆదివారం సాయంత్రం నగరంలోని బైపాస్ రోడ్‌లో గల ఓ హోటల్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్కతో పాటు పలువురు మహిళా ప్రతినిధులు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళలకు వివిధ రకాల క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్తికేయ ఈవెంట్స్ ఆర్గనైజర్ శోభారెడ్డి ఆధ్వర్యాన పీఎంజే జ్యూయలరీస్, శ్రీశ్రీశ్రీ హోటల్ యాజమాన్యం సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దోరేపల్లి శ్వేత, డాక్టర్ కావ్యచందు, రేణుక, గౌతమ్ డాక్టర్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన కృష్ణచైతన్య


కేసీఆర్‌తో కృష్ణచైతన్య

ఖమ్మంమయూరిసెంటర్: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఖమ్మం జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు చింతనిప్పు కృష్ణ చైతన్య సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో ఖమ్మం పార్లమెంటరీ ముఖ్యనేతల సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన తొలుత కేసీఆర్‌ను కలిశారు.

మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక

కూసుమంచి: కూసుమంచి మండల కేంద్రంలోని మస్జిద్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ అధ్యక్షుడిగా మహ్మద్ అహ్మద్ అలీ, ఉపాధ్యక్షుడిగా ఎండీ హఫీజుద్దీన్, కార్యదర్శిగా మహ్మద్ ఫజల్, సహాయ కార్యదర్శిగా షేక్ లాల్‌సాహెబ్, కోశాధికారిగా మహ్మద్ నజీర్ ఎన్నికయ్యారు. వారికి పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

దుబ్బతండాలో 'డబుల్' లొల్లి..


డబుల్ బెడ్రూం ఇళ్ల వద్ద మాట్లాడుతున్న తహసీల్దార్

కూసుమంచి: మండలంలోని ఎర్రగడ్డతండా గ్రామ పంచాయతీ శివారు దుబ్బతండాలో గత ప్రభుత్వ హయాంలో 29 డబుల్ బెడ్రూం ఇళ్లను నిర్మించాక లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించలేదు. ఈ క్రమంలో అసెంబ్లీ ఎన్నికల రావడంతో లబ్ధిదారుల ఎంపిక నిలిచిపోయింది. దీంతో గ్రామ పంచాయతీకి చెందిన పలువురు తమకు ఇళ్లు లేవంటూ సోమవారం ఆ డబుల్ బెడ్రూం ఇళ్ల తాళాలు పగులగొట్టి సామన్లతో ఇళ్లలోకి చొరబడ్డారు. అక్కడి పరిసరాలను శుభ్రపర్చుకున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ సురేశ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ లింగమూర్తి తండాకు చేరుకుని ఇళ్లలోకి చొరబడ్డ వారితో మాట్లాడారు. తమకు ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నామని, ఇళ్లు కట్టినా ఎందుకు ఇవ్వడం లేదని గ్రామస్తులు ప్రశ్నించగా.. మూడు రోజుల్లో గ్రామ సభ నిర్వహించి అర్హులను ఎంపిక చేసి ఇస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఇళ్లలోకి చొరబడిన వారిని బయటకు పంపించి తాళాలు వేయించారు.

ఫిర్యాదులు స్వీకరించిన అసిస్టెంట్ కమిషనర్


ఫిర్యాదులు పరిశీలిస్తున్న సంపత్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన గ్రీవెన్స్‌లో అసిస్టెంట్ కమిషనర్ ఎ.సంపత్ కుమార్ ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు. రెవెన్యూ సమస్యలపై ఫిర్యాదులు అధికంగా రావడంతో విభాగ అధికారులకు వాటిని అందజేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.

సన్మానం..

ఖమ్మంరూరల్: మండలంలోని నాయుడుపేట అంగన్‌వాడీ టీచర్ పసుపులేటి విజయలక్ష్మి ఉత్తమ సేవలు అందించినందుకు గాను గ్రామ మహిళలు ప్రాథమిక పాఠశాలలో ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జిల్లా అధ్యక్షురాలు అంజమ్మ మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు, బాలింతలు, గర్భిణులకు ఉత్తమ సేవలు అందించినందుకు సత్కరించినట్లు తెలిపారు. మున్ముందు కూడా ఇదే రీతిలో సేవలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి కోటయ్య, రత్నాలమ్మ, వెంకటలక్ష్మి, స్వరూప, ఏకలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డ్ రద్దు ఆలోచనను విరమించుకోవాలి

ఖమ్మంమయూరిసెంటర్: వక్ఫ్‌బోర్డ్‌ను రద్దు చేసే ఆలోచనను కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని ఇన్సాఫ్ కమిటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మహ్మద్ సలాం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వక్ఫ్‌బోర్డ్‌ను రద్దు చేస్తున్నట్లు పార్లమెంట్‌లో బిల్లు పెట్టారని, ఇది ముస్లిం మైనారిటీలను అణచివేసే చర్య అన్నారు. హిందువుల మెప్పు కోసం బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని, దేశంలో ప్రజలు మోదీ పాలన విధానాలను గమనిస్తున్నారని పేర్కొన్నారు.

ఫిర్యాదు..

ఖమ్మం అర్బన్: తమ కుమారుడిని పాఠశాలలో దించి వస్తున్న ఓ వ్యక్తిని కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే.. నగరంలోని మమత రోడ్‌లో నామ వెంకటేశ్వరరావు తన కుమారున్ని ఈనెల 1వ తేదీన పాఠశాలలో దించి తిరిగి వెళ్తున్నాడు. ఈక్రమంలో ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో వెంకటేశ్వరరావుకి తీవ్ర గాయాలయ్యాయి. దీంతో క్షతగాత్రుడిని ఖమ్మం, ఆపై హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘటనపై బాధితుడి బంధువు బాగం చంద్రశేఖర్ సోమవారం ఖమ్మం అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈమేరకు పోలీసులు ఇచ్చిన ఫిర్యాదుపై విచారిస్తున్నారు.

త్వరలోనే 'ఇందిరమ్మ' ఇళ్లు

- ఈనెల 11న సీఎం చేతుల మీదుగా శ్రీకారం
- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి


దివ్యాంగులకు వాహనాలు అందజేస్తున్న మంత్రి

కూసుమంచి: ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఇప్పటికే నాలుగు అమలవుతున్నాయని.. మిగిలిన వాటికి అమలుకు కార్యచరణ రూపొందించినట్లు రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. కూసుమంచి మండలంలోని గురువాయిగూడెం సోమవారం ఆయన గృహజ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభించి పలువురికి జీరో బిల్లులు త్రి అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ పేదలకు సొంతింటి కల నెరవేర్చడంలో భాగంగా ప్రతీ నియోజకవర్గానికి 3,500 గృహాలు మంజూరు చేయనున్నామని తెలిపారు. ఈ పథకాన్ని 11వ తేదీన భద్రాచలంలో సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తుండగా, ప్రభుత్వం ఏర్పాటైన 82 రోజుల్లోనే వేలాది ఉద్యోగాలు భర్తీ చేశామని తెలిపారు. తొలుత గ్రామంలో నిర్మించే సీసీ రహదారులకు మంత్రి పొంగులేటి శంకుస్థాపన చేయగా.. కూసుమంచిలోని క్యాంపు కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి వెంకటరెడ్డి వర్ధంతి సభలో పాల్గొని ఆయనకు నివాళులర్పించారు. అలాగే, క్యాంపు కార్యాలయంలో దివ్యాంగులకు వాహనాలు పంపిణీ చేశారు. ఒక్కో వాహనం విలువ రూ.1,17,500 కాగా, 12 మందికి అందజేశామని, మిగిలిన వారికి త్వరలో అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమాల్లో విద్యుత్‌శాఖ ఎస్ఈ సురేందర్, జిల్లా ఉపాధికల్పన శాఖ అధికారి శ్రీరామ్, జిల్లా సంక్షేమ అధికారి కె.రాంగోపాల్‌రెడ్డి, ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి, తహసీల్దార్ సురేశ్, ఏసీపీ తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ బానోత్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి పొంగులేటి పర్యటన..

నేలకొండపల్లి/ఖమ్మం వన్‌టౌన్: ఖమ్మంతో పాటు నేలకొండపల్లి, ఖమ్మం రూరల్ మండలాల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పర్యటించనున్నారు. ఖమ్మంలో పలు కార్యక్రమాలకు హాజరుకానున్న మంత్రి.. నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెంలో వెటర్నరీ ఆస్పత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేశాక బౌద్ధక్షేత్రాన్ని సందర్శిస్తారు. అలాగే, తిరుమలాపురంలో పంచాయతీ భవనం, ఉచిత విద్యుత్ పథకం, నేలకొండపల్లిలో మోడల్ డిగ్రీ కాలేజీ భవనాన్ని ప్రారంభించడంతో పాటు లైబ్రరీ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. ఆతర్వాత ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లిలో పీహెచ్‌సీ భవనాన్ని మంత్రి ప్రారంభించనున్నారు.

యూబీఐ ఆధ్వర్యాన 'వాకథాన్'


ర్యాలీ తీస్తున్న బ్యాంక్ ఉద్యోగులు

ఖమ్మంగాంధీచౌక్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా(యూబీఐ) ఆధ్వర్యాన సోమవారం నగరంలో వాకథాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నగరంలోని బాలల సదనం, లెనిన్‌నగర్ అనాథ పిల్లల కోసం కూలర్లు, మిక్సర్లను విరాళంగా అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు రీజనల్ హెడ్, డిప్యూటీ జనరల్ మేనేజర్ ఎ.హనుమంతరెడ్డి మాట్లాడుతూ.. యూనియన్ నారీ శక్తి కింద తమ బ్యాంక్ మహిళలకు ప్రత్యేకంగా రుణాలను అందిస్తుందని, మహిళల చైతన్యం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ డిప్యూటీ రీజనల్ హెడ్స్ ప్రకాశ్‌బాబు, సుందర కృష్ణ, చీఫ్ మేనేజర్లు రాజప్రసాద్, ప్రియదర్శిని, మేనేజర్ శ్రీవిద్య తదితరులు పాల్గొన్నారు.

రాంనారాయణకు పరామర్శ

ఖమ్మం సహకారనగర్: ఇటీవల శస్త్ర చికిత్స చేయించుకున్న టీయూడబ్ల్యూ(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె.రాంనారాయణను అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావులు పరామర్శించారు. సోమవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూ (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వనం వెంకటేశ్వర్లు, ఏనుగు వెంకటేశ్వరరావు, నాయకులు మాధవరావు, శ్రీనివాసరావు, కల్యాణ్, సీపీఐ నాయకులు బాగం హేమంతరావు, పోటు ప్రసాద్, కాంగ్రెస్ నాయకురాలు సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

జిల్లా కాంగ్రెస్ నాయకుడికి..

ఖమ్మంవన్‌టౌన్: నగరంలోని 58వ డివిజన్ రాపర్తినగర్‌కు చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకుడు శెట్టి రంగారావును మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినిలు సోమవారం వేర్వేరుగా పరామర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి శస్త్ర చికిత్స అనంతరం తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను వారు పరామర్శించి ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పుసుపులేటి దేవేందర్, నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు ఆరోపణలు తగవు

కామేపల్లి: గోవింద్రాల గ్రామానికి చెందిన ఆలోత్ సీతారాం-చిన్నికి సంబంధించిన మిర్చి బస్తాలను తాను తీసుకెళ్లినట్లు ఆరోపించడం సరైంది కాదని కమీషన్ వ్యాపారి బానోత్ దస్రూ తెలిపారు. సీతారాంకు పెట్టుబడి కింద రూ.80 వేలు అప్పు ఇచ్చింది వాస్తవమే కానీ కల్లంలో మిర్చి బస్తాలను తొక్కి తీసుకెళ్లినట్లు చెప్పడం సరైంది కాదన్నారు. తనపై సీతారాం కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నాడని దస్రూ ఆరోపించారు.

శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు

కూసుమంచి: కూసుమంచిలోని ఎంఈఓ కార్యాలయంలో శాశ్వత ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ కార్యాలయ సిబ్బంది ఒక ప్రకటనలో తెలిపారు. 0 నుంచి 18 ఏళ్ల లోపు పిల్లలకు కొత్త ఆధార్ కార్డు మంజూరుతో పాటు ఆధార్ కార్డు అప్‌డేట్ చేయడం జరుగుతుందని, వివరాలకు 97046 50810, 91821 95207 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

తిరుమలాయపాలెంలో హెల్ప్ డెస్క్..


హెల్ప్ డెస్క్‌లో ఫిర్యాదు చేస్తున్న లబ్ధిదారులు

తిరుమలాయపాలెం: ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల కోసం స్వీకరించిన దరఖాస్తులలో పొరపాట్లను సరిచేసేందుకు సోమవారం తిరుమలాయపాలెం మండల పరిషత్ కార్యాలయంలో 'హెల్ప్ డెస్క్(ప్రజాపాలన సహాయ కేంద్ర)'ను అధికారులు ఏర్పాటు చేశారు. ఇటీవల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500లకు గ్యాస్ పంపిణీ పథకాలను ప్రభుత్వం ప్రారంభించగా.. అర్హత ఉండి ఈ పథకాలు అందని లబ్ధిదారులు ఈ హెల్ప్ డెస్క్‌లో ఫిర్యాదు చేసి పరిష్కారం పొందే వెసులుబాటు కల్పించినట్లు ఎంపీడీఓ శేషాద్రి తెలిపారు. పథకాలు రాని లబ్ధిదారులు ప్రజాపాలనలో దరఖాస్తు చేసిన రశీదుతో పాటు గ్యాస్ నంబర్, 200 యూనిట్లలోపు వచ్చిన విద్యుత్ మీటర్ నంబర్ ఆధారాలతో ఫిర్యాదు చేసి సవరణలు చేసుకోవాలని సూచించారు. ప్రతీ రోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సహాయ కేంద్రం అందుబాటులో ఉంటుందని కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ తెలుపగా.. మొదటి రోజు సోమవారం ఒక్కరోజే 48 మంది ఫిర్యాదు చేసేందుకు వచ్చారు.

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

ఖమ్మంవన్‌టౌన్: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావీద్ అన్నారు. సోమవారం మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసినందుకు పార్టీకి కృతజ్ఞతగా వాల్ పోస్టర్లను విడుదల చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన వెంటనే ప్రకటించిన హామీలను ఒక్కొక్కటిగా నేరవేరుస్తూ వస్తుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినా కాంగ్రెస్ అభివృద్ధి, సంక్షేమంలో వెనకడుగు వేయడంలేదన్నారు. గత ప్రభుత్వంలో ఉన్న దళారులు, కమీషన్ వ్యవస్థ పూర్తిగా రద్దయిందన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అత్యధిక స్థానాల్లో గెలిపించి రాహుల్‌గాంధీని ప్రధాన మంత్రిని చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ లకావత్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

రాంరెడ్డి ఆశయాలు సాధించాలి


ఖమ్మంరూరల్: తీర్థాలలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

కామేపల్లి/ ఖమ్మంరూరల్: దివంగత మాజీ మంత్రి, ఎమ్మెల్యే రాంరెడ్డి వెంకటరెడ్డి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. సోమవారం రాంరెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని కామేపల్లి మండలం కొత్తలింగాల క్రాస్‌రోడ్‌లో డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రునాయక్, ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, ఖమ్మంరూరల్ మండలం తీర్థాలలో పాలేరు నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్యా సురేష్‌నాయక్‌లు రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తుదిశ్వాస వరకు కాంగ్రెస్‌తోనే ప్రయాణం చేసిన రాంరెడ్డి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని, వెంకటరెడ్డి ఆశయసాధనకు ప్రతీ కార్యకర్త పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు బోడా వెంకన్న, కందుకూరి వెంకటనారాయణ, టి.రాజశేఖర్‌రెడ్డి, బాణోత్ కిరణ్, హరినాథ్, మధు, ఎం.సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నెంబర్లకు ఉదయం 7-00 గం॥ల నుండి రాత్రి 8-00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే చర్యలు తీసుకోబడును.

కె. ప్రదీప్ కుమార్, ACM - 70132 21824 | రమేష్, ACO - 9059115968
ఖమ్మం ఎన్. ఉపేందర్ - 99591 24151 | మధిర వీరబాబు - 98498 64638
పాలేరు ఎం. రామకృష్ణ - 85220 39990 | సత్తుపల్లి జి. బాబు - 79979 58225
వైరా ఐ. రాందాస్ - 98898 81843 | టోల్‌ఫ్రీ నెం. : 1800 270 1083

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి
Land Line : 08742-282823 / 24

మీరు సాక్షిలో వివాహ, జన్మదిన, పదవీ విరమణ, విదేశీ పర్యటన, స్వదేశాగమనం, అవార్డు గ్రహీతలకు శుభాకాంక్షలు, మీ ఆత్మీయులకు శ్రద్ధాంజలి, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు, అతి తక్కువ ఖర్చుతో కొండత స్పందన లభించే క్లాసిఫైడ్ యాడ్స్ ఇవ్వదలచినచో మీరు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : ఎన్. నాగశేషు, యాడ్స్ మేనేజర్- 99122 20600

ఎన్. శేషయ్య - 99121 99148
జి. నర్సింహారెడ్డి - 97054 44181
ఎస్.కె. పాషా - 97054 44182
పి. నందకుమార్ - 90102 99957